ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురువారం కర్నూలుకు వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన జిల్లా ఎస్పి జి.కృష్ణ కాంత్ లు పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనవని వివాహం కర్నూలు - కోడుమూరు రోడ్డు మార్గంలో కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్‌లో జరుగనున్న సందర్భంగా వివాహానికి సిఎం హాజరుకానున్నారు. కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్‌లో ఏర్పాట్లను పర్యవేక్షించారు.. భద్రతా పరంగా తీసుకోవలసిన చర్యలపై ఎస్‌పి జి.కృష్ణకాంత్, సిఎం సెక్యూరిటీ అధికారి రాజారెడ్డితో కలెక్టర్ చర్చించారు. ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రోటోకాల్ ప్రకారం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, కర్నూలు ఆర్‌డిఒ శేషిరెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను పూర్తి చేయాలని, పార్కింగుకు ప్రణాళికా బద్ధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

రవాణా రంగంపై కత్తి

- వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రం - రేపు కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రవాణా రంగంపై కేంద్ర ప్రభుత్వం కత్తి పెట్టింది. రోజు రోజుకూ వ్యతిరేక విధానాలను అవలంభిస్తోంది. చట్టాలను మార్పు చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా శుక్రవారం దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి...

జిల్లా వ్యాప్తంగా లక్ష మంది వరకూ రవాణా రంగం మీద ఆధార పడి జీవిస్తున్నారు. ఆటోలు, జీపులు, లారీలు, వంటి వాహనాలను తోలుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అలాంటి రవాణా రంగ కార్మికుల మెడపై కేంద్ర ప్రభుత్వం కత్తి పెట్టింది. శతాబ్ది కాలం క్రితం ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ నూతన కార్మిక చట్టాలను అమలులోకి తెచ్చిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు రవాణా రంగం మీద జూలు వదిలించింది. గతంలో ఉన్న 304ఎ సెక్షన్ తొలగించి భారత న్యాయ సంహిత 2023 సెక్షన్ 106-(1) హిట్ అండ్ రన్ 106-(2) పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. వాహన డ్రైవర్ల పై అమలు చేయడం వల్ల డ్రైవర్లు ఏదైనా ప్రమాదం చేస్తే పది లక్షల రూపాయలు జరిమానా, పది సంవత్సరాలు జైలు శిక్ష విధించాలని ఆ చట్టం చెబుతోంది. దీనివల్ల ఆటో, లారీ ఇతర రవాణా రంగ కార్మికుల వారి జీవితాలు దుర్భరంగా తయారయ్యే ప్రమాదం ఉంది. తక్షణమే భారత న్యాయ సంహిత 2023 చట్టాన్ని రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉన్నత చదువులు చదివిన లక్షలాది మంది నిరుద్యోగ యువకులు వారి కుటుంబ పోషణ కోసం లారీ డ్రైవర్‌గా, ఆటో డ్రైవర్‌గా, లైట్ మోటార్లు నడిపే డ్రైవర్లుగా ఉంటూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. దేశానికి ప్రజలకు అనేక రకాలుగా సేవ చేస్తున్న కోట్లాదిగా ఉన్న రవాణా రంగా డ్రైవర్లకు ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అందించడం లేదు. రవాణా రంగం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కానీ వీరిని ఆదుకోవాలనే చిత్తశుద్ధి ప్రభుత్వాలకు లేకుండా పోవడం బాధాకరం ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా ఉన్న రవాణా రంగాన్ని నిర్లక్ష్యం చేయడమే గాక డ్రైవర్లను జైలు పాలు చేసే ప్రమాదకర చట్టాలను తీసుకు వస్తోంది. ఈ చట్టాలకు భయపడి రానున్న కాలంలో డ్రైవర్ల కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నది. దీని వల్ల రవాణా రంగం నిర్వీర్యం అవడమే కాక రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న మెకానికులు, స్పేర్ పార్ట్స్, ఆయిల్ ఆటోమొబైల్ రంగం కనుమరుగై వీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ప్రమాదం ఉంది. బడ్జెట్లో రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఇప్పటికే జీవో నెంబర్ 21 ద్వారా అధిక చలానా ధరలు జరిమానాల రూపంలో వందల కోట్లు రూపాయలు రవాణా రంగంపై ప్రభుత్వం వసూలు చేస్తుండడం వల్ల ఓనర్లు డ్రైవర్లుగా మారే పరిస్థితి ఏర్పడింది. ఇది సరిపోదు అన్నట్లు ప్రమాద వివరాలు తెలుసుకోకుండా డ్రైవర్లు ఏ చిన్న తప్పిదం చేసిన భారీ జరిమానాలు, జైలు శిక్షలు విధిస్తూ హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకోరావడం పల్ల డ్రైవర్లు జైళ్ల పాలు, వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్రపతి ఆమోదం పొందిన ఈ చట్టాన్ని రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోంది. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు చేపట్టలేదు. దీంతో మద్దతు ధర లేక రైతు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్‌కు జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి.

సమ్మెను జయప్రదం చేయాలి

హిట్ అండ్ రన్ చట్టం టూ వీలర్ మొదలుకొని భారీ వాహనాలు నడిపే వారందరికీ చట్టం వర్తిస్తుంది. కావున రవాణా రంగ డ్రైవర్ల అందరూ మేల్కొనాలి. ఈ చట్టాల రద్దుకై పోరాడాలి. అందులో భాగంగా శుక్రవారం జరిగే దేశవ్యాప్త రవాణా రంగ సమ్మెలో భాగంగా జరిగే ఆటోల బంద్, లారీ ఇతర రంగాల వాహనాల సమ్మెను జయప్రదం చేయాలి. కర్నూలు జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు జరిగే ర్యాలీలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలి. ఈ సమ్మె బంద్ జయప్రదం కోసం ఆటో, లారీ, స్కూల్ బస్, హెయిర్ విత్ బస్, ఆల్విన్, లైట్ మోటార్, టాటా మ్యాజిక్, టాటా ఏస్ డ్రైవర్లందరూ పాల్గొనాలి. విజయవంతం కోసం ప్రజలు, విద్యాసంస్థలు, వాహన యజమానులు అందరూ సహకరించాలి.

- కె.ప్రభాకర్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి.

తక్షణమే బకాయిలు చెల్లించాలి : జెసి నేతలు

- కలెక్టరేట్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే బకాయిలను చెల్లించాలని ఎపి ఉద్యోగ ఉపాధ్యాయ ఐకాస జిల్లా సెక్రెటరీ జవహర్ లాల్, ఎపి ఉద్యోగ ఉపాధ్యాయ ఐకాస కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఉద్యోగులు ఉపాధ్యాయులు , ఇతర జెఎసి నేతలు రవికుమార్, నాగేశ్వరరావు, మద్దిలేటి, కాశన్న డిమాండ్ చేశారు. బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టరుకు వారు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడుతుందని ప్రభుత్వం ప్రచారాలను చేసుకుంటుందన్నారు. ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. 11వ పిఆర్‌సి బకాయిలను ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఉద్యోగుల జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు వంటి బకాయిలను చెల్లించాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా స్పందించలేదన్నారు. ఆందోళనకు ఉద్యోగ ఉపాధ్యాయులు మద్దతు పలకారన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఒపిఎస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ బకాయిలు విడుదలకు జెఎసి నిరసన

పత్తికొండ : ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ దారుల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పెన్షన్ దారుల సంఘం తాలూకా ప్రెసిడెంట్ టిఎండి హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పత్తికొండలో ఆర్‌డిఒ కార్యాలయం దగ్గర .జెఎసి చైర్మన్ సాయిబాబా ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సమస్యలతో ఉన్న వ్యక్తి పత్రాన్ని ఆర్‌డిఒ ఏఓ నాగభూషణంకు అందజేశారు. ఎస్‌టియు, యుటిఎఫ్, ఎపిటిఎఫ్, పిఆర్‌టియు సంఘ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జెఎసి నాయకులు

రూ.110 కోట్లతో బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్

- వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉల్లిందకొండ గ్రామంలో రూ.110 కోట్ల వ్యయంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారని, ఇటువంటి పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో నుండి జిల్లా కలెక్టర్ సృజన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబల్ సమిట్ ఇన్వెస్ట్‌మెంట్ అగ్రిమెంట్ ప్రకారంలో భాగంగా కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం ఉల్లిందకొండ గ్రామంలో సుమారు రూ.110 కోట్ల పెట్టుబడితో 20 ఎకరాల విస్తీర్ణంలో రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ ద్వారా కంప్రెస్డ్ బయోగ్యాస్, సేంద్రీయ, వ్యవసాయ ముడి పదార్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుందని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణా రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజ మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ నుంచి పాల్గొన్న కలెక్టర్, అధికారులు

ఆదర్శనీయుడు సంజీవయ్య

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన - ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దామోదరం సంజీవయ్య ఆదర్శనీయుడని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని ఆయన కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ , మేయర్ బివై.రామయ్య, ఇతర దళిత సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ సంజీవయ్య సమాజానికి ఆశాజ్యోతి, స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. నిరుపేద, దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య.. నిరాడంబరత, నిజాయితీ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు. మేయర్ మాట్లాడుతూ నీతి, నిజాయితీ, విలువలతో కూడిన మహోన్నత వ్యక్తి సంజీవయ్య అని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, సాంఘిక సంక్షేమశాఖ జెడి రంగలక్ష్మీదేవి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి శ్రీనివాస్ కుమార్, దళిత నాయకులు సిహెచ్.మద్దయ్య, ఎండి.ఆనంద్‌బాబు సోమసుందరం, వేల్పుల జ్యోతి, సోగరాజు మునయ్య, లు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కలెక్టర్, మేయర్

ఆదర్శనేత సంజీవయ్య: హాఫీజ్‌ఖాన్

కర్నూలు క్రైమ్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య ఆదర్శమూర్తి అని జయంతిని జరుపుకోవడం ఒక గొప్ప అనుభూతిని కలిగిస్తోందని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. కర్నూలు నగరంలోని-నంద్యాల చెక్ పోస్ట్‌లోని దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి-దేశమే గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య అని అన్నారు. ప్రజాప్రతినిధులు-నాయకులు రైల్వే ప్రసాద్, కేదార్ నాథ్, ప్రభుదాస్, జమ్మన్న,కప, అబ్దుల్లా, రాజు, శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో సంజీవయ్య జయంతి

కర్నూలు కలెక్టరేట్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు పూలమాలలు వేసి వాళ్ళు నడిపించారు. దామోదరపు సంజీవయ్య దళిత జన బాంధవుడని కొనియాడారు. నేటి తరం నాయకులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని ఆయన కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉండవెల్లి వెంకటన్న, లక్ష్మయ్య, దామోదరం రాధాకృష్ణ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో

కర్నూలు కార్పొరేషన్ : దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను కర్నూలు కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించారు. కార్యదర్శి కె. ప్రకాష్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లాకు ఐదు కిలోమీటర్ల దూరంలో కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో మునయ్య సుంకులమ్మ దంపతులకు జన్మించారన్నారు. ఆయనకు ఐదుగురు సంతానం చివరి వ్యక్తి అయిన దామోదరం సంజీవయ్య చదువుకుని విద్యను అభ్యసించి ఉన్నత పదవులు నిర్వహించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.

సి బెళగల్ : దామోదరం సంజీవయ్య సేవలు దేశంలో ఎనలేనివని డిసిసి కార్యదర్శి శశిధర్ కుమార్ పేర్కొన్నారు. బెళగల్ లో సంజీవయ్య చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

కలెక్టర్ డాక్టర్ సృజనకు వినతిపత్రం ఇస్తున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

కలెక్టరేట్ ఎదుట ఎపిడబ్ల్యుజెఎఫ్ ధర్నా

అర్హులందరికీ ఇళ్లస్థలాలు ఇస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో జర్నలిస్ట్ హౌసింగ్ స్కిం కింద అక్రిడేషన్ కలిగి దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్ట్ కు 3 సెంట్ల ఇంటి స్థలాన్ని కచ్చితంగా కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సజన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట నగర నాయకులు నజీర్ బాషా,బ్రహ్మయ్య అధ్యక్షత న ధర్నా చేవారు. ఎపిడబ్ల్యుజెప్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర, జిల్లా నాయకులు ఎం యు వినయ్ కుమార్ మాట్లాడుతూ దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాన్ని ఇవ్వాలని రకరకాల కారణాలు లేకుండా ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు లేవుట్ వేసి పట్టాల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. తిరస్కరణ అయిన 92 మంది జర్నలిస్టుల దరఖాస్తులు పరిశీలించి అందరికి పట్టాలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న పట్టాలు ఇవ్వలేదని ఈ ప్రభుత్వంలో అయిన జర్నలిస్టుల హౌసింగ్ కల నెరవేర్చాలని వాడు డిమాండ్ చేశారు.ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు సుజాత, మధు,చెన్నయ్య, రమేష్, రవి, మస్తాన్, మధు, దామోదర్ సురేష్,మాలిక్ ,రాజు,లోకేష్,రామకష్ణ పాల్గొన్నారు.

అరాచక వైసిపిని గద్దె దించుదాం : గౌరుచరిత

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించుదామని టిడిపి పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలో బాబు ష్యూరిటి - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం పుల్వామా దాడిలో వీరమరణం పొందిన వీరులకు గౌరు చరిత రెడ్డి నివాళులు అర్పించారు. హుస్సేనపురం గ్రామం లో రెండవ రోజు పర్యటించి, ఇంటింటికీ తిరిగి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాల గురించి పాణ్యం గౌరు చరిత రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, మండల ముస్లిం మైనార్టీ నాయకుడు హుస్సేనాపురం మహబూబ్ బాషా, వైస్ సర్పంచి సమీనా,మండల తెలుగు యువత అధ్యక్షుడు సామన్న గారి రామచంద్రుడు, గ్రామ నాయకులు మాజీ కాల్వబుగ్గ చైర్మన్ సుధాకర్, ,భారీ ఎత్తున ముస్లిం మహిళలు,టిజిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న గౌరుచిత, మల్లెలరాజశేఖర్

ప్రతి ఒక్కరికి అయోడిన్ పై అవగాహన అవసరం

జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధాకర్

ప్రజాశక్తి కర్నూలు హాస్టల్

ప్రతి ఒక్కరు అయోడిన్‌పై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ జి.సుధాకర్ అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని గడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దండిగేరి సచివాలయంలో రెండవ విడత జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అయోడిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. డాక్టర్ జి.సుధాకర్ మాట్లాడుతూ శరీరంలో అయోడిన్ లోపిస్తే థైరాయిడ్ వస్తుందన్నారు. అయోడిన్ ఉప్పుత్వరగా ఆవిరి అయ్యే లక్షణం ఉంటుందనీ, ఎండ వేడిమి లేదా గాలి తగలకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. గాలి చొరబడని మూత ఉన్న డబ్బాలలో నిలువ చేయాలని తెలిపారు. మనుషుల శారీరక పెరుగుదలకు , మానసిక అభివృద్ధికి. గర్భస్థ పిండం. చిన్నపిల్లల్లో మెదడు ఎదుగుదలకు. పిల్లలు తెలివితేటలకు అయోడిన్ ఎంతో ముఖ్యమని తెలిపారు. గర్భవతులు తీసుకునే ఆహారంలో అయోడిన్ లేకపోతే మంద బుద్ధి కలిగిన లేదా వినికిడి లోపం. మూగతనం వంటి సమస్యలు ఉన్న పిల్లలు పుట్ట వచ్చని తెలిపారు. కొన్నిసార్లు గర్భస్రావం కూడా అవుతుందన్నారు. ముఖ్యంగా గర్భవతులు చిన్న పిల్లలు తప్పకుండా అయోడిన్ ఉన్న ఉప్పుని వాడాలని తెలిపారు. అనంతరం అయోడిన్ సాల్ట్ టెస్టింగ్ సాల్ట్ కిట్ల మీద మహిళా ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాత్విక, సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు ఆశా కార్యకర్తలు , ప్రొజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యులు, వైద్యసిబ్బంది

సంజీవయ్య కల్చరల్ అకాడమీని ఏర్పాటు చేయాలి

పెద్దపాడును సమస్యలకు నిలయంగా మార్చొద్దు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరు పై కర్నూలులో కల్చరల్ అకాడమీని ఏర్పాటు చేయాలని, సంజీవయ్య పుట్టిన పెద్దపాడు గ్రామాన్ని సమస్యలకు నిలయంగా మార్చవద్దని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం(ఎపిడికెఎస్) రాష్ట్ర అధ్యక్షులు ఎండి.ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్ వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహానికి ఎపిడికెఎస్, కెవిపిఎస్ నాయకులు పూలమాలలు వేసి 103వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎండి.ఆనంద్‌బాబు మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయాలలో నీతివంతమైన రాజకీయ నాయకుడిగా, ప్రజ్ఞాశీలిగా, త్యాగధనుడుగా, రంగస్థల కళలతోపాటు గద్దె నాటకంలో సైతం పేరెన్నిక గన్నవ్యక్తిగా దామోదరం సంజీవయ్య నిలిచారన్నారు. పట్టుదల, కృషి ఉంటే పేదరికం అన్నది రాజకీయానికి అడ్డు కాదని జిల్లా రాజకీయాల నుండి దేశ రాజకీయాల దాకా ఎదిగిన ఘనుడన్నారు. దామోదరం సంజీవయ్య జన్మించిన కర్నూలు జిల్లాలోనే రాష్ట్ర జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే తలకెత్తుకుని నిర్వహించేదని, ఎన్నికలు దగ్గర పడడంతో ఎన్నికల రాజకీయాలు తప్ప, ఎవరి జయంతులు, వర్ధంతులు కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు రావడం లేదన్నారు. దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ముందస్తు ఏర్పాట్ల కమిటీని ఏర్పాటు చేసి, ప్రదర్శనతోపాటు జయంతి సభలను నిర్వహించేదన్నారు. కానీ ఈ సంవత్సరం చిన్న టెంట్ వేసి, ఎవరిని ఆహ్వానించకుండా కార్యక్రమాన్ని మమ అనిపించారన్నారు. అనేక మంది కలెక్టర్లు, రాజకీయ నాయకులు దామోదరం సంజీవయ్య జన్మించిన పెద్దపాడును గతంలో దత్తత తీసుకున్నామని గొప్పలు చెప్పారన్నారు. కానీ నేటికీ గ్రామ పరిస్థితి మాత్రం దయనీయంగానే ఉందన్నారు. ఆస్తులు సంపాదించుకునే అదనపు మేయర్ పదవిని మాత్రం దక్కించుకున్నారన్నారు. రియల్ ఎస్టేట్ కబ్జాల వల్ల వర్షం వస్తే ఊరంతా మునిగిపోయే సమస్య ఒకవైపు ఉంటే.. రోజువారి తాగే మంచినీళ్లు లేక గ్రామమంతా ఇబ్బంది పడుతోందన్నారు. ప్రభుత్వమే కళా వల్లభుడు అయిన దామోదరం. సంజీవయ్య పేరుతో జిల్లాలో కల్చరల్ అకాడమీని ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సమస్యలతో పాటు, సామాజిక సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. పెద్దబాబు, జిల్లా నాయకులు ఎన్. చక్రపాణి, టి. లక్ష్మీనారాయణ, నరసప్ప, రంగస్థల కళాకారులు మనోహర్ పాల్గొన్నారు.

సంజీవయ్యకు నివాళ్లు అర్పిస్తున్న ఆనంద్‌బాబు, తదితరులు

జలకవనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కెంగారమోహన్, బసవరాజు, రఘుబాబు

ప్రజాసమస్యలే ప్రతిబింబంగా కవిత్వం ఉండాలి

-మార్చి 3న పెనుకొండలో 'జలకవనం'-పోస్టర్ ఆవిష్కరణ

-సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

కష్టజీవికి అటుఇటు నిల్చున్న వాడే కవి అని మహాకవి శ్రీశ్రీ చెప్పిన మాట అక్షరసత్యమని, కవులు ప్రజాసమస్యల ప్రతిబింబంగా కవిత్వం రాయాలని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. కర్నూలు లలితకళాసమితిలో బుధవారం జిల్లా ప్రధానకార్యదర్శి అధ్యక్షతన ఆవుల చక్రపాణి అధ్యక్షతన సాహితీస్రవంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేసవి రాకముమునుపే తాగునీటి కష్టాలు మొదలయ్యాయని, నీటి ఎద్దడితో సామాన్యప్రజల కష్టాలు వర్ణనాతీతమన్నారు. తాగునీళ్ళే కాకుండా సాగునీటి కష్టాలు తీవ్రంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో సామాన్యుల కన్నీటి కష్టాలను కవిత్వంగా రాయాలన్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీకష్ణదేవరాయల రెండవ రాజధాని అనంతపురం జిల్లా పెనుకొండలోని గగన్‌మహల్ వేదికగా మార్చి 3న ఉ.10.30 గంటల నుండి రాత్రి 7.00వరకు నిరవధికగా 'జలకవనం' నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి ధ్యేయం అయిననప్పటికీ రాయలసీమలో తాగు, సాగునీటి కష్టాలు అధికంగా ఉన్నందున ఈ ప్రాంతాన్ని ఎంపికచేశామన్నారు. ఈ జలకవనంలో కవిత్వం చదివేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి కవులు, కళాకారులు వస్తున్నారన్నారు. నీటి కష్టాలపై ప్రముఖుల సందేశాలతో పాటు కవిత్వం పాటలు ఆలపిస్తారన్నారు. తాగు, సాగునీటికష్టాలపై జలకవనంలో చదివిన కవితలన్నింటినీ సంకలనంగా తీసుకువస్తామన్నారు. సభలో సాహితీస్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, జిల్లా నాయకులు ఎంపి బసవరాజు, అయ్యన్న, విజయులు తనగలతో కలిసి జలకవనం పోస్టర్లను ఆవిష్కరించారు.

జిల్లాలో 2 పోలీసు ఔట్ పోస్టులు

- డిఐజి సిహెచ్ విజయరావు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు ఎయిర్ పోర్టు వద్ద పోలీసు ఔట్ పోస్టు, మంత్రాలయం దేవస్థానం దగ్గర ఒక టూరిస్టు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓర్వకల్లు ఏయిర్ పోర్టు వద్ద ప్రముఖుల భద్రత, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, మంత్రాలయం దేవస్థానానికి వచ్చే భక్తులు, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఓర్వకల్లు పోలీసు ఔట్ పోస్టు, మంత్రాలయం దేవస్థానం దగ్గర టూరిస్టు పోలీసు ఔట్ పోస్టులలో భద్రత, రక్షణ పరంగా ఇన్‌స్పెక్టర్ స్థాయిఅధికారిని స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌గా తగినంత పోలీసు సిబ్బందితో 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని అన్నారు.

రోడ్డుకు వేర్వేరుగా భూమిపూజలు

- గందరగోళంలో నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన మార్లమడికి రోడ్డుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ బి.విరుపాక్షి ఒకరి తర్వాత ఒకరు వేర్వేరుగా భూమి పూజ చేశారు. బుధవారం రూ.5.34 కోట్లతో 5.5 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణం కోసం ముందుగా విరుపాక్షి భూమిపూజ చేశారు. గంట తర్వాత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ కూడా భూమి పూజ చేశారు. ఎవరితో నడవాలో.. ఎలా ఉండాలో తెలియక నాయకులు, కార్యకర్తలు గందరగోళ పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఇద్దరికీ స్వాగతం పలికి 'ఇద్దరు మనవాళ్లే కదా' అని జై కొట్టడంతో రాజకీయ వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరామ్ మాట్లాడారు. రాజకీయం ఎవరికి శాశ్వతం కాదని, ప్రజలు ఎవరిని ఎక్కడ నిలబెట్టాలో నిర్ణయిస్తారని తెలిపారు. ప్రజలను ప్రేమించే వ్యక్తిని ఎప్పటికీ మరువరన్నారు. ఓర్పు, సహనం కలిగి ఉండాలన్నారు. ఆంధ్ర, కర్ణాటకకు ఈ రోడ్డు నిర్మాణం వల్ల రవాణా సులభతరం అవుతుందన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సోదరులు నారాయణస్వామి, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు

మాట్లాడుతున్న విరుపాక్షి

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనమందించాలి

- ఎంఇఒలు రామ్మూర్తి, సువర్ణల సునీయం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఇఒలు రామ్మూర్తి, సువర్ణల సునీయం ఆదేశించారు. బుధవారం మండలంలోని హెచ్.మురవణి ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సమయ పాలనను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతులను పర్యవేక్షించారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలకు ధీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించి పౌష్టికారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒలు

'పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి'

ప్రజాశక్తి - ఆదోని

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు రెండు చుక్కల పోలియో వేయించి రాష్ట్రాన్ని పోలియో రహితంగా మార్చాలని వైద్యాధికారులు డాక్టర్ హర్షిక, డాక్టర్ గాయత్రి, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ సైనాజి బేగం తెలిపారు. బుధవారం ఆదోనిలోని 4వ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మార్చి 3, 4, 5న నిర్వహించే ప్రణాళికను తయారు చేసుకొని విజయవంతంగా చేయాలని కోరారు. హెల్త్ సూపర్‌వైజర్లు మేరీ, జ్ఞానేశ్వరి, సిఒ మల్లికార్జున, సిఒ నాగరాజు, సిఇఒ లక్ష్మన్న పాల్గొన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో రైల్వే అధికారులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు రైల్వే పిసిసిఎం కెఆర్‌కె.రెడ్డి, సికింద్రాబాద్ వారు కుటుంబ సమేతంగా వైసిపి నేత వై.ప్రదీప్ రెడ్డితో కలిసి బుధవారం రాత్రి దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను, శ్రీరాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. కాంట్రాక్టర్ వీరశేఖర్ రెడ్డి, గుంతకల్లు డిఆర్‌ఎం సోము శేఖర్ నాయుడు, సిఎం.బాష, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, ముఖ్య నాయకులు ఉన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక, మతతత్వ రాజకీయాలను నిరసిస్తూ ఈనెల 16న జరుగుతున్న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. బుధవారం రెవెన్యూ భవన్‌లో ఐఎఫ్‌టియు నాయకులు ఎంకప్ప అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కె.అజయ్ బాబు, ఐఎన్‌టియుసి నాయకులు దేవిశెట్టి ప్రకాష్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, సిఐటియు మండల అధ్యక్షులు జె.రామాంజనేయులు, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి వెంకన్న, సిపిఐ రైతుసంఘం, వ్యకాస నాయకులు నరసప్ప, ఎల్లప్ప, గంగన్న, పిడిఎస్‌యు నాయకులు అఖండ పాల్గొన్నారు. **ఆస్పరి**లోని సిపిఐ కార్యాలయంలో వామపక్ష ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు హనుమంతు, విరుపాక్షి మాట్లాడారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని కోరారు. రైతుసంఘం మండల కార్యదర్శులు రంగన్న, రంగస్వామి, వ్యకాస మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, బ్రహ్మయ్య, సిపిఐ సీనియర్ నాయకులు అంజినయ్య, ఉరుకుందప్ప పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలో వామపక్ష రైతు సంఘాలు, కార్మిక సంఘాలు కలిసి బైక్ ర్యాలీ చేపట్టాయి. ఈ బైక్ ర్యాలీ శ్రీనివాస టాకీస్ దగ్గర నుంచి ప్రారంభమై షరాఫ్ బజార్, ఎద్దుల మార్కెట్, శివ సర్కిల్, మార్కెట్ యార్డు నుంచి సోమప్ప సర్కిల్ వరకు సాగింది. రైతు, కార్మిక సంఘాల నాయకులు పంపన్న గౌడ్, గోవిందు, హనుమంతు, ప్రసాద్, వామపక్ష సంఘాల నాయకులు రాముడు, తిమ్మగురుడు, రాజీవ్, రైతు సంఘం నాయకులు శాంతప్ప, వీరేష్, అబ్దుల్లా పాల్గొన్నారు. **హోళగుంద**లోని బస్టాండ్ సమీపంలో ఉన్న రైస్ మిల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగన్న మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. రైతు సంఘం నాయకులు కృష్ణ, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంగ, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజ్, రైతుసంఘం నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ఆస్పరిలో మాట్లాడుతున్న నాయకులు

ఎమ్మిగనూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

హోళగుందలో మాట్లాడుతున్న నాయకులు

ఎస్ఐల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయం, మాధవరం పోలీసు స్టేషన్లలో ఎస్ఐలుగా కె.గోపినాథ్, జి.కృష్ణమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జరిగిన బదిలీల్లో భాగంగా కర్నూలు 2వ పట్టణ పోలీసు స్టేషన్ నుంచి గోపినాథ్ మంత్రాలయం పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కృష్ణమూర్తి ఆత్మకూరు పోలీసు స్టేషన్ నుంచి మాధవరం పోలీసు స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. మంత్రాలయం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన వేణుగోపాల్ రాజు ఆదోని స్పెషల్ బ్రాంచికి బదిలీ కాగా, మాధవరం ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న డి.కిరణ్ బాబును అవుకు పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐలు

ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేయాలి

- విద్యార్థులతో పని చేయిస్తున్న ప్రధానోపాధ్యాయులు - విద్యార్థి సంఘాలు

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని బిల్లేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సిబ్బంది ఉన్నప్పటికీ విద్యార్థులతో పనులు చేయిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు పరిమళ మణిని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ, టిఎన్ఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ మండల కార్యదర్శులు రవి, రమేష్, సిద్దు డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాలను సందర్శించిన విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాగడానికి నీరు లేక పొలాల దగ్గర ఉన్న బోర్ల వద్దకెళ్లి ప్లేట్లు కడుక్కుని, దాహం తీర్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. విద్యార్థుల చేత అనేక పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాలపై విద్యార్థి, యువజన సంఘాల నాయకులు అడిగితే 'నాకు ఎటువంటి సంబంధం లేదు. మీరు ఏమైనా చేసుకోండి' అని అంటున్నారని చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేయాలని పాఠశాల దగ్గర నిరసన చేపట్టారు. విద్యార్థి, యువజన సంఘాల నాయకులు లక్ష్మన్న, షఫీ, చంద్ర, వీరాంజనేయులు పాల్గొన్నారు.

సంజీవయ్య ఆశయాలు స్ఫూర్తిదాయకం

- ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దైవప్రసాద్

ప్రజాశక్తి - ఆదోని

దళితుల ముద్దు బిడ్డ దామోదరం సంజీవయ్య ఆశయాలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యులు రవి కుమార్, మాజీ సభ్యులు, రిటైర్డ్ టీచర్ దైవ ప్రసాద్ తెలిపారు. బుధవారం జయంతి సందర్భంగా ఆదోనిలోని దామోదరం సంజీవయ్య కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ... దళిత కుటుంబంలో జన్మించిన సంజీవయ్య ఆర్థిక, సాంఘిక అసమానతలను ఎదురించి ఉన్నత చదువులు చదవి, ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలందించారని తెలిపారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జై భీమ్ సాయిరాం మాట్లాడుతూ... ఎఐసిసి అధ్యక్షులుగా, పరిశ్రమల శాఖ మంత్రిగా సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించిందన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సంజీవయ్య అని కొనియాడారు. డివిజన్ అధ్యక్షులు బసాపురం ఎల్లప్ప, దళిత నాయకులు, మాజీ కౌన్సిలర్ లక్ష్మన్న, కేశవ మాస్టర్, బొబ్బిలి కల్లుపోతుల రఘు, యాపమాన్ వీరేష్, కల్లుబోతుల రవి, బసాపురం గోవిందు, మాజీ కౌన్సిలర్ బాలాజీ, నకుల రాజ్, నరేష్ కుమార్, ప్రతాప్, శీను పాల్గొన్నారు. **ఆలూరు**లోని వాసవీ కల్యాణ మండపంలో మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య జయంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది, లక్ష్మీనారాయణ, వెంకటే్ రాముడు, భరత్, ఈరన్న, మల్లికార్జున, గాదిలింగప్ప, లక్ష్మన్న, గోవిందు, బసవరాజు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని సంజీవయ్య నగర్‌లో మాల మహానాడు పట్టణ అధ్యక్షులు ఎద్దుల చెన్నయ్య అధ్యక్షతన, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, మాల హనుమంతు, మాల ఆంజనేయులు, పరుశ, రాజు, ఏసేబు, అనీఫ్, మల్లి, తిమ్మన్నతో కలిసి దామోదర్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆదోనిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలూరులో మాట్లాడుతున్న గుడిసె మహానంది

ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

ఇండియన్ సొసైటీ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్
64వ వార్షిక కాన్ఫరెన్స్‌కు ధనుంజయ

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని పొట్లపాడు గ్రామానికి చెందిన బండారి ధనుంజయ ఇండియన్ సొసైటీ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్ 64వ వార్షిక కాన్ఫరెన్స్‌కు ఎంపికయినట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం గ్రామస్తులు విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పొట్లపాడు గ్రామానికి చెందిన బండారి ధనుంజయ కడపలోని యోగి వేమన యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో ప్రొఫెసర్ శ్రీనివాసులు బైనేని దగ్గర భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరుగుదల అనే అంశంపై పిహెచ్‌డి (పరిశోధన) చేస్తున్నారని పేర్కొన్నారు. 2024 మార్చి 29 నుంచి 31 వరకు హైదరాబాదులోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్ (ఐఎస్ఎల్ఈ) 64వ వార్షిక కాన్ఫరెన్స్ జరగనుందని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌కు దేశ, విదేశాల నుంచి ప్రొఫెసర్లు, ఎకనామిస్టులు, మేధావులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో బండారి ధనుంజయ భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల పెరుగుదల అనే అంశంపై ఉపన్యసిస్తారని చెప్పారు. ఈ సమావేశానికి కడపలోని వైవియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం నుంచి తనను ఎంపిక చేయడం గర్వించదగ్గ విషయమని బండారి ధనుంజయ తెలిపారు. తనకు సహకరిస్తున్న తన గురువు ప్రొఫెసర్ శ్రీనివాసులు బైనేనికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికి సమిష్టి పోరాటం

- ఉద్యోగు జెఎసి నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పోరాడదామని ఎపి ఎన్‌జిఒ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యాసీన్ బాష కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 12వ పిఆర్‌సిని మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఎపి జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. 1న జీతాలు తీసుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉద్యోగులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న డిఎలను, సిపిఎస్ వారికి డిఎ అరియర్స్ 90 శాతం నగుదుగా చెల్లించాలని కోరారు. జిపిఎఫ్ ఎపి జిఎల్ఐ సరెండర్ రిలీజ్ మెడికల్ బకాయిలను చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సిపిఎస్ రద్దు చేస్తామని మాట ఇచ్చి తప్పారన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెచ్ఎస్ కార్డున్న ఉద్యోగులకు నగుదు రహిత వైద్యాన్ని అందించాలన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఇవ్వకుండా 2030 తర్వాత ఇస్తామని చెప్పడం భావ్యం కాదన్నారు. ఎపిఎస్ఆర్‌టిసి యూనియన్ నాయకులు హరిబాబు మాట్లాడుతూ... ఎపిఎస్ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల తమకు మేలు జరుగుతుందని ఆశించామని, ఎలాంటి ప్రయోజనాలూ లేకుండా ఆస్తులను కొల్లుగొట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎస్‌టియు నాయకులు నాగరాజు మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయులు సమిష్టిగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ శేషప్పకు వినతిపత్రం అందజేశారు. ఎపి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు షేకప్ప, ఉపాధ్యక్షులు ఉషారాణి, వెంకటేశ్వర్లు, సరస్వతి, సునీత, దీప, బజారి, ఆర్‌టిసి కార్మికులు హరిబాబు, లక్ష్మన్న, అంజి, బసవరాజు, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు నాగరాజు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎమ్మిగనూరు తాలూకా ఎపి జెఎసి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి జెఎసి తాలూకా కార్యదర్శి వరప్రసాద్, ఎపి ఎన్‌జిఒ నాయకులు శివరామిరెడ్డి, సురేష్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.కృష్ణ, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జె.ఎల్లప్ప మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల వివిధ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. మధ్యంతర భృతి 30 శాతం మంజూరు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీచర్ల అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎపి ఎన్‌జిఒస్ నాయకులు రామకృష్ణ, నరసింహ, నరేష్, మహిళ నాయకులు సరస్వతి, హరిత, ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ అడివన్న, ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు కాసీంజీ, ఎన్ఎంయు నాయకులు మదర్ సాహెబ్, 4వ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ ఎమ్మిగనూరు అధ్యక్షులు మల్లికార్జున, మంత్రాలయం అధ్యక్షులు లోకాస్, పెన్షనర్స్ సంఘం నాయకులు కృష్ణయ్య, భగవాన్ దాస్ పాల్గొన్నారు. **ఆలూరు** తాలూకా జెఎసి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆలూరు తాలూకా జెఎసి ఛైర్మన్ మోహన్, ఎన్‌జిఒ కార్యదర్శి బాలకృష్ణ, యుటిఎఫ్ నాయకులు కాసీం, ఎస్‌టియు నాయకులు రమేష్, చిన్న ఉలిగప్ప, శేఖర్, ఆనంద్, రవి, బ్రహ్మానందం, శంకర్, సోమశేఖర్, గుండల్ నాయక్ పాల్గొన్నారు.

ఆదోనిలో నిరసన తెలుపుతున్న నాయకులు

ఎమ్మిగనూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

ఆలూరులో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఎంపిడిఒ కిరణ్ మోహన్ రావు

వచ్చారు.. చదివారు.. వెళ్లారు..!

- ప్రజా సమస్యలు పరిష్కారం కానీ సర్వసభ్య సమావేశాలెందుకు..?

ప్రజాశక్తి - నందవరం

ప్రతి సమావేశం మాదిరి ఈసారి కూడా అధికారులు సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదు. రికార్డులో ఉన్న వాటిని చదివి వెళ్లిపోయారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు గత సమావేశం మాదిరే రికార్డులను తయారు చేసుకుని వచ్చి, వాటినే చదివి సమస్యలు పరిష్కరిస్తామని గంటలో సమావేశాన్ని ముగించుకుని వెళ్లారు. ప్రతి సమావేశంలో మాదిరిగానే అధికారులు వచ్చి సమస్యలను చదివి వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. ఎక్కడా సమస్యలు పరిష్కారం అయినట్లు కనపడడం లేదు. ఒకపక్క తాగునీటి సమస్య తీవ్రమైతే, మరోపక్క గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయని, ఉపాధి కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని, ఉపాధి కూలీలకు సరైన సమయంలో కూలిలు అందకపోవడంతోనే వలసలు పెరిగాయని విమర్శలు వస్తున్నాయి. సమస్యలు పరిష్కరిస్తామని సమావేశాల్లో చెప్పి వెళ్లిపోతున్నారు. తప్ప వాటి పరిష్కారానికి సరైన విధంగా కృషి చేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఎంపిడిఒ కరణ్‌మోహన్ రావు, తహశీల్దార్ ఓబులేసు, ఎంఇఒలు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్, ఆర్‌డబ్ల్యుఎస్, పిఆర్, విద్యుత్ శాఖ ఎఇలు వెంకటరాముడు, జయన్న, నాగేంద్రప్ప, ఎఒ స్రవంతి, ఎపిఎం వీరన్న, ఆరోగ్య శాఖ సూపరింటెండెంట్ బలరాం, ఎపిఒ శ్రీనివాసులు, వైస్ ఎంపిపి నడిపి షేక్ సాహెబ్, ఎంపిటిసి అత్తావుల్లా పాల్గొన్నారు.

'రాజకీయాలకతీతంగా విధులు నిర్వర్తించండి'

మంత్రాలయం : రాజకీయాలకతీతంగా విధులను నిర్వర్తించాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఎస్ఐలకు సూచించారు. బుధవారం మంత్రాలయం ఎస్ఐ-2గా బాధ్యతలు స్వీకరించిన గోపీనాథ్, ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి శాంతి భద్రతలపై దృష్టి సారించాలని కోరారు.

వివాహ వేడుకలో రాజకీయ ప్రముఖులు

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయంలో జరిగిన ఆకారం వారి వివాహ వేడుకల్లో ఇరు పార్టీల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం స్థానిక హెచ్‌ఆర్‌బి కల్యాణ మండపంలో మాజీ సర్పంచి ఆకారం రాఘన్న శెట్టి కుమారులు ఆకారం ప్రహ్లాద శెట్టి కుమార్తె వివాహం జరిగింది. టిటిడి పాలకమండలి సభ్యులు, వైసిపి రాష్ట్ర నాయకులు వై.సీతారామిరెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, టిడిపి నాయకులు రాఘవేంద్ర రెడ్డి పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రముఖులకు స్వాగతం పలికి శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, వైసిపి మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ఈరయ్య శెట్టి, నాయకులు గోర్కల్ కృష్ణస్వామి, బొంబాయి శివ, సెంట్రింగ్ రాము, రాము, రామకృష్ణ, టిడిపి మండల నాయకులు అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

వధువరులను ఆశీర్వదిస్తున్న తిక్కారెడ్డి, నాయకులు

వధువరులను ఆశీర్వదిస్తున్న సీతారామిరెడ్డి, నాయకులు

నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని తుంగభద్ర, రాంపురం గ్రామంలో జరిగిన రెండు వివాహ వేడుకల్లో బుధవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. పెళ్లి వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లిన ఎమ్మెల్యేకు, ఆయన మనవళ్లకు భాజాభజంత్రీలతో స్వాగతం పలికి, శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన వధువరులను తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు. వైసిపి నాయకులు బాబు రెడ్డి పాల్గొన్నారు.

వధువరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

KURNOOL MUNICIPAL CORPORATION

e-Procurement Notice

Tender Notice No.5-1/NCAP Funds/EE&SE/Knl/23-24, dt. 13-02-2024 (7 days short tender) & Tender Notice No. 73-1 to 73-8/GGMP/EE&SE/Knl/23-24, dt. 13-02-2024 (7 days short tender)

Name of the Scheme		NCAP Funds/General Funds (7 days short tender)	
No. of Works		01/08	
Bid document download starting date		16/02/2024 at 5:30 P.M.	
Bid document download end date		26/02/2024 at 4:00 P.M.	
Last Date & Time for receipt of Bids		26/02/2024 at 5:00 P.M.	
Commerical Bid Opening Date		26/02/2024 at 5:30 P.M.	

Further details and Corrigendum can be seen @ e-procurement market place at www.tender.eprocurement.gov.in. A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For contact 9849908497, 9849908470

Sd/- A. BHARGAV TEJA, I.A.S.,
Commissioner,
Kurnool Municipal Corporation, Kurnool.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రవాణా రంగంపై కత్తి

- వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రం
- రేపు కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రవాణా రంగంపై కేంద్ర ప్రభుత్వం కత్తి పెట్టింది. రోజు రోజుకూ వ్యతిరేక విధానాలను అవలంభిస్తోంది. చట్టాలను మార్పు చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా శుక్రవారం దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి...

జిల్లా వ్యాప్తంగా లక్ష మంది వరకూ రవాణా రంగం మీద ఆధార పడి జీవిస్తున్నారు. ఆటోలు, జీపులు, లారీలు, వంటి వాహనాలను తోలుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అలాంటి రవాణా రంగ కార్మికుల మెడపై కేంద్ర ప్రభుత్వం కత్తి పెట్టింది. శతాబ్ది కాలం క్రితం ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ నూతన కార్మిక చట్టాలను అమలులోకి తెచ్చిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు రవాణా రంగం మీద జూలు వదిలించింది. గతంలో ఉన్న 304ఎ సెక్షన్ తొలగించి భారత న్యాయ సంహిత 2023 సెక్షన్ 106-(1) హిట్ అండ్ రన్ 106-(2) పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. వాహన డ్రైవర్ల పై అమలు చేయడం వల్ల డ్రైవర్లు ఏదైనా ప్రమాదం చేస్తే పది లక్షల రూపాయలు జరిమానా, పది సంవత్సరాలు జైలు శిక్ష విధించాలని ఆ చట్టం చెబుతోంది. దీనివల్ల ఆటో, లారీ ఇతర రవాణా రంగ కార్మికుల వారి జీవితాలు దుర్భరంగా తయారయ్యే ప్రమాదం ఉంది. తక్షణమే భారత న్యాయ సంహిత 2023 చట్టాన్ని

బంద్ జయప్రదం కోరుతూ నంద్యాలలో నాయకుల ప్రచారం

రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉన్నత చదువులు చదివిన లక్షలాది మంది నిరుద్యోగ యువకులు వారి కుటుంబ పోషణ కోసం లారీ డ్రైవర్‌గా, ఆటో డ్రైవర్‌గా, లైట్ మోటార్లు నడిపే డ్రైవర్లుగా ఉంటూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. దేశానికి ప్రజలకు అనేక రకాలుగా సేవ చేస్తున్న కోట్లాదిగా ఉన్న రవాణా రంగా డ్రైవర్లకు ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అందించడం లేదు. రవాణా రంగం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కానీ వీరిని ఆదుకోవాలనే చిత్తశుద్ధి ప్రభుత్వాలకు లేకుండా పోవడం బాధాకరం ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా ఉన్న రవాణా రంగాన్ని నిర్లక్ష్యం చేయడమే గాక డ్రైవర్లను జైలు పాలు చేసే ప్రమాదకర చట్టాలను తీసుకు వస్తోంది. ఈ చట్టాలకు భయపడి రానున్న కాలంలో డ్రైవర్ల కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నది. దీని వల్ల రవాణా రంగం నిర్వీర్యం అవడమే కాక రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న మెకానికులు, స్పేర్ పార్ట్స్, ఆయిల్ ఆటోమొబైల్ రంగం కనుమరుగై వీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ప్రమాదం ఉంది. బడ్జెట్లో రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఇప్పటికే జీవో నెంబర్ 21 ద్వారా అధిక చలానా ధరలు జరిమానాల రూపంలో వందల కోట్లు రూపాయలు రవాణా రంగంపై ప్రభుత్వం వసూలు చేస్తుండడం వల్ల ఓనర్లు డ్రైవర్లుగా మారే పరిస్థితి ఏర్పడింది. ఇది సరిపోదు అన్నట్లు ప్రమాద వివరాలు తెలుసుకోకుండా డ్రైవర్లు ఏ చిన్న తప్పిదం చేసిన భారీ జరిమానాలు, జైలు శిక్షలు విధిస్తూ హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకోరావడం పల్ల డ్రైవర్లు జైళ్ల పాలు, వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్రపతి ఆమోదం పొందిన ఈ చట్టాన్ని రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోంది. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు చేపట్టలేదు. దీంతో మద్దతు ధర లేక రైతు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్‌కు జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి.

ఉద్యమ బాటలో ఉద్యోగులు

- సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా నిరసన
- జిల్లా కలెక్టర్‌కు ఎపిఎన్‌జిఒ, జెఎసి నాయకులు వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విసిహెచ్ వెంగళరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.దస్తగిరి రెడ్డి, పట్టణ అధ్యక్షులు మణిశేకర్ రెడ్డి, కార్యదర్శి హుస్సేన్ రెడ్డి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ఎపి ఎన్‌జిఒ, జెఎసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విసిహెచ్ వెంగళరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలపై రాష్ట్ర ఏపీజేఏసీ ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందన్నారు. 12వ పిఆర్‌సిలో మధ్యంతర భృతి 30 శాతం తక్షణమే చెల్లించాలన్నారు. పెండింగులో ఉన్న రెండు కొత్త డిఎలు విడుదల చేయాలన్నారు. సిపిఎస్ వారికి డిఎ అరియర్స్ 90 శాతం నగదుగా చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిపిఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్స్ క్లైమ్స్, 11వ పిఆర్సి, డిఎ అరియర్స్, సరెండర్ లీవ్ బకాయిలు, మెడికల్ రియింబర్స్‌మెంట్ బిల్స్ చెల్లించాలన్నారు. సిపిస్, జిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, నర్సారెడ్డి, శేఖర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **మిగతా 6వ పేజీలో...**

ఆళ్లగడ్డలో అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దామోదరం సంజీవయ్య సేవలు ఎనలేనివి

- జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టర్

ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు ఎనలేనివని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు కొనియాడారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో దామోదరం సంజీవయ్య 103వ జయంతి వేడుకలను నిర్వహించారు. దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఏపీఎస్పీ డీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ.పద్మజ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14న ఒక దళిత కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగి ఉన్నత పదవులు అలంకరించి దేశానికి ఎనలేని సేవ చేశారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందించడంతో పాటు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందారన్నారు. సమాజానికి, వెనుకబడిన వర్గాలకు ఎంతో సేవ చేశారని, ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలన్నారు. దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్ దామోదరం సంజీవయ్య జీవిత చరిత్ర, దేశానికి అందించిన సేవలను వివరించారు. దళిత నాయకులు జాన్సన్, మహేశ్వరి, గుర్రపు లక్ష్మి తదితరులు దామోదరం సంజీవయ్య సేవలను కొనియాడుతూ అంబేద్కర్ విగ్రహస్థాపనకు స్థలాన్ని కేటాయించాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. అనంతరం దామోదరం సంజీవయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సి.సలోమి, దిలీప్ రాజు, శ్రీనివాసులు, జీవన్ రాజు, దళిత నాయకులు కృష్ణ, రామచంద్ర, బాలనాగన్న, లక్ష్మణ్, బాలకృష్ణ, రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కె.శ్రీనివాసులు తదితరులు

జగనన్న భూ హక్కు పత్రాల్లో గందరగోళం

- గొడవలు సృష్టించేలా పత్రాలు, పాసుపుస్తకాలు
- భూమి ఒకరిదయితే ఫొటో మరొకరిది..

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

భూములకు సంబంధించి ఉన్న గొడవలు సరిపోవని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా రైతుల మధ్య కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. జగనన్న పేరుతో పంపిణీ చేసిన జగనన్న భూ హక్కు పత్రాలు, పాస్ బుక్‌లు తప్పుల తడకగా ఉన్నాయి. ప్రింటు అయిన భూ హక్కు పత్రాలలో, పాసుపుస్తకాలలో భూ యజమానులు కాకుండా మరొకరి ఫొటోలు వస్తుండడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. జగనన్న భూ హక్కు పత్రాలు, పాసు పుస్తకాలు గందరగోళంగా వస్తుండడంతో రైతులు మళ్లీ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాలను, అందులో కొన్ని మండలాల్లో కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేశారు. పైలెట్ ప్రాజెక్టులలో ఆగమేఘాలపై రాత్రింబవళ్లు రెవిన్యూ సచివాలయం సిబ్బంది, అనుభవం వున్నా లేకపోయినా ఉద్యోగులతో సర్వే చేయించారు. నంద్యాల జిల్లాలో కూడా భూ రీసర్వే పనులు చేయించారు. నంద్యాల మండలంలోని అనేక గ్రామాల్లో రీ సర్వే చేశారు. అందులో చాబోలు గ్రామంలో రీ సర్వే అంతా తప్పుల తడకగా వుంది. పాసు బుక్‌లో యజమానుల ఫొటో కాకుండా ఇతరుల ఫొటోలు వచ్చాయి. చాబోలు గ్రామానికి చెందిన బాలహుస్సేన్‌కు సర్వే నంబర్ 8లో 1 ఎకరా 53 సెంట్ల పొలం ఉంది. ప్రస్తుతం జగనన్న భూ హక్కు పత్రంలో భూ భాగ్యపు సంఖ్య ఎల్‌పి నంబర్ పేరుతో రెండు నంబర్‌లు ఇచ్చారు. ఒక ఎల్‌పి నంబర్‌లో 0.39 సెంట్లు, అలాగే 45లో 1.08 కింద 1.47 ఎకరంగా చూపించారు. ఎల్‌పి నంబర్‌కు పూర్వ సర్వే నంబర్ 8లో బాలహుస్సేన్ పేరు మీద మొత్తం 1.53 సెంట్లు వుండగా, కొత్తగా జగనన్న సర్వే చేసి ఇచ్చిన పత్రంలో.06 సెంట్లు తగ్గించారు. ఒకే సర్వే నంబర్‌లో ఉన్న మొత్తం పొలాన్ని రెండు రకాల ఎల్‌పి నంబర్లపై ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇదే పొలం సంబంధించి చుట్టూ పక్కల బౌండరీలలో లేని వారి పేర్లను జాయింట్ ఖాతా కింద చేర్చారు. ఉమ్మడి ఖాతా నంబర్ 592 కింద దూదేకుల పిట్టల లచ్చి ఊసేని అనే వ్యక్తి చుట్టూ పక్కల లేనే లేడు. ఎక్కడో ఉన్న వ్యక్తిని తెచ్చి ఈ పాస్ బుక్‌లో చేర్చారు. అలాగే మునగాల గ్రామానికి చెందిన వ్యవసాయదారు కొండా సుంకమ్మ ఖాతా నంబర్ 18 కింద ఇచ్చిన జగనన్న భూ హక్కు పత్రంలో కొండా సుంకమ్మ ఫొటోకు బదులు వేరే మహిళ ఫొటో రావడంతో భూ యజమానురాలు అవాక్కయింది. తన ఫొటో రాకుండా ఇతరుల ఫొటో రావటం ఏమిటని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇవి కేవలం మచ్చుతునకే. ఇలాంటివి జిల్లాలో కోకొల్లలుగా ఉన్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ఆదిలోనే అభాసుపాలవుతోంది. ప్రభుత్వం, అధికారులు చేస్తున్న ఈ తప్పులపైన రైతుల్లో భయందోళన మొదలయింది. ఎన్నో ఏళ్లుగాసాగు చేసుకుంటున్న భూములను అనవసరంగా వివాదాల్లోకి ప్రభుత్వం తీసుకెళ్లుతుందని పట్టాదారు వ్యవసాయదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న సమస్యలనే పరిష్కరించుకోలేకపోతున్నామని, ఇక కొత్త సమస్యలతో మరింత ఇబ్బందుల్లోకి ప్రభుత్వం నెడుతుందని, పట్టాదారు పాసు పుస్తకాలపై ముఖ్యమంత్రి జగన్ ఫొటో ఉండటంపై భూ యజమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

పాత పట్టాదారు పాసు పుస్తకంలో కరెక్ట్‌గా ఉన్న ఫొటో కొండా సుంకమ్మ



జగనన్న భూ హక్కు పత్రంలో వేరే మహిళ ఫొటో

ఆళ్లగడ్డలో వైసిపికి గట్టి ఎదురుదెబ్బ

- టిడిపిలో చేరనున్న సిపి తిమ్మారెడ్డి కుటుంబం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి (వాసు)

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగలనుంది. నేడు గురువారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సిపి తిమ్మారెడ్డి కుటుంబం టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సాయంత్రం 4 నాలుగు గంటలకు ఆయనను కలవనున్నారు. ఆళ్లగడ్డ తాలూకాలో సిపి తిమ్మారెడ్డి కుటుంబానికి మంచి పేరు ఉంది. బలమైన అనుచరవర్గం ఆ కుటుంబానికి ఉంది. సిపి తిమ్మారెడ్డి తదనంతరం వారి కుటుంబం గంగుల కుటుంబంతో ప్రయాణం చేసింది. దాదాపు 20 సంవత్సరాల పాటు ఆ కుటుంబం గంగుల కుటుంబంతో ప్రయాణం చేసి వారి గెలుపులో కీలక పాత్ర వహించారు. సిపి తిమ్మారెడ్డి తదనంతరం ఆయన రాజకీయ వారసునిగా ఆయన మనువడు కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి అలియాస్ వాసు ఆళ్లగడ్డ నియోజకవర్గం రాజకీయాల్లో కీలకపాత్ర వహించారు. గంగుల ప్రతాపరెడ్డి నుండి ఆయన సోదరుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి తనయుడు ప్రస్తుత శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డికి రాజకీయాల్లో చేదోడువాదోడుగా ఉంటూ వారి గెలుపునకు కీలకపాత్ర వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాసుతోపాటు ఆయన కుటుంబ సభ్యులు టిడిపిలో చేరనుండడం వైసిపికి షాక్ లాంటిదే. వాసు చేరికతో ఆళ్లగడ్డ నియోజకవర్గం రాజకీయాల్లో పలుమార్పులు చోటు చేసుకోవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి

- గాయపడిన వ్యక్తిని సొంత వాహనంలో తరలింపు

ప్రజాశక్తి - మహానంది : నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల అడవి ప్రాంతంలోని శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సమీపంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుంచి వ్యక్తి కిందపడి గాయాలయ్యాయి. అదే సమయంలో గిద్దలూరు నుంచి ఆళ్లగడ్డకు వెళ్తున్న మాజీ మంత్రి అఖిలప్రియ ప్రమాదాన్ని గమనించి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన వ్యక్తిని తన కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ మంత్రి చూపిన మానవత్వం పట్ల పలువురు ఆమెను అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి

సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి మృతి

- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి, వైసిపి ఇన్చార్జి దారా, పలువురి నాయకుల నివాళి

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలిసిన నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వైసిపి నందికొట్కూరు ఇన్చార్జి డాక్టర్ దారా సుధీర్‌లు పాములపాడుకు చేరుకొని ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేంపెంట సింగిల్ విండో సొసైటీ మాజీ చైర్మన్ హరి సర్వోత్తమరావు, మాజీ సర్పంచ్, వైసీపీ మండల నాయకులు విజయసింహారెడ్డి, పాములపాడు సొసైటీ చైర్మన్ చౌడయ్య, జేసిఎస్ మండల ఇన్చార్జి టి నాగరాజు, టిడిపి నాయకులు కే ఎల్లయ్య, మాజీ ఎంపీపీ జిఎం లక్ష్మీ దేవమ్మ, కుమారుడు జిఎం రవి, వైసీపీ నాయకులు జబ్బర్, వెంకటేశ్వర రెడ్డి, కోట్ల నాగేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు పెట్రోల్ బంకు సురేష్, సాయి, రమేష్ తదితరులు బుచ్చిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

బుచ్చిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాండ్ర

బుచ్చిరెడ్డి కుటుంబాన్ని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి పరామర్శించారు. వారికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసానిచ్చారు. శివానంద రెడ్డి వెంట మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుండం రమణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, మండల నాయకులు హరినాథ్ రెడ్డి, గోవిందు, రుద్రవరం సురేష్, కరీంలు ఉన్నారు.

బుచ్చి రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - డోన్ : డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న స్థలంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 7 అడుగుల కాంస్య విగ్రహ ఏర్పాటు కోసం స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సొంత నిధులతో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కొత్త బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాతపేటలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని అండర్ గ్రౌండ్ వర్క్ కోసం రైల్వే వారు తొలగిస్తున్నారని చెప్పారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడన్నారు. పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని కొత్త బస్టాండ్ వద్ద ఎదుట ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయరాం, మున్సిపల్ డిఈ రసూల్, టౌన్ ప్లానింగ్ అధికారి అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రిలో టోల్ ప్లాజా ఆవరణంలో 35వ జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా టోల్ ప్లాజా ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ ఆదేశాల మేరకు ప్లాజా మేనేజర్ పర్దీక్ మాలిక్, యాకూబ్‌ల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో కర్నూలుకు చెందిన అమీలియా ఆసుపత్రికి చెందిన వైద్యులు నకత్ రుక్సానా, అబ్దుల్ సమద్, టోల్ ప్లాజా వైద్యాధికారి అబ్దుల్ కలాంలు సుమారు 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి, గుండె ఈసీజీ, టుడీ ఈకో, గ్యాస్, బీపీ, షుగర్ తదితర రోగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. కార్యక్రమంలో అమీలియా మేనేజర్ చంద్రశేఖర్, టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అమీలియా ఆసుపత్రి వైద్యులు

16న రైతు, కార్మిక సంఘాల గ్రామీణ బంద్

- జయప్రదం చేయండి : సిఐటియు
- గ్రామాల్లో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఆత్మకూరు

కేంద్రలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16వ తేది దేశవ్యాప్త నిరసనోద్యమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం కోరారు. గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని గ్రామాలలో ఆటో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020-21లో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వంలోని ప్రధాని నరేంద్రమోడీ మద్దతు ధరల చట్టాన్ని తీసుకువస్తామని, విద్యుత్ సవరణ బిల్లు రైతు సంఘాలతో చర్చించిన తరువాత పార్లమెంటులో ప్రవేశ పెడతామని ఇచ్చిన హామీ అమలు చేయాలని, 4 లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా 16న దేశవ్యాపిత నిరసనోద్యమానికి సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాల ఐక్యవేదిక, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చాయని తెలిపారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ.600, 200 రోజులు పని కల్పించాలన్నారు. పట్టణ పేదలకు అమలు చేయాలన్నారు. రైతులు, కౌలు రైతుల రుణాలు మాఫీ చేయాలని, సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలలో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులలో లక్ష కోట్లు ఖర్చు చేయకుండా ఖజానాకు తిరిగి జమ చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలోకౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, నాయకులు సామన్న, వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మా బాష, వీరన్న, నాయకులు వెంకటేశ్వరరావు, రవీంద్ర, సిఐటియు నాయకులు స్వాములు తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల :** రవాణా రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ, దోపిడీ విధానాల నుండి పోరాటాల ద్వారా కాపాడుకుందామని, డ్రైవర్లను జైళ్లకు పంపే హిట్ అండ్ రన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈ నెల 16న నంద్యాల జిల్లా వ్యాప్తంగా జరిగే ఆటోల బంద్‌ని జయప్రదం చేయాలని, ప్రజలంతా సహకరించాలని ఆటో వర్కర్స్ యూనియన్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ కోరారు. ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నరసింహులు, చంద్రయ్య, గౌడ్, నాయక్ పాల్గొన్నారు. **బేతంచెర్ల :** ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న రవాణా సమ్మెలో రవాణా రంగం కార్మికులు, ఓనర్ కమ్ డ్రైవర్లు పాల్గొనివిజయవంతం చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు వైబి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య కోరారు. బేతంచెర్ల నంద్యాల రోడ్‌లో గల లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, అసోసియేషన్ సభ్యులు లారీ ఓనర్స్ కం డ్రైవర్లు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని లారీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు ఎస్ సాదిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో వినతిపత్రంతోపాటు సమ్మె పత్రాలను ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఎల్ఐసి నాగేంద్ర, పరమేష్, నాగేశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, నరసింహారెడ్డి, మహబూబ్ బాషా, రామ్మోహన్, మద్దయ్యతో పాటు లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు, సిహెచ్ మద్దిలేటి స్వామి, శ్రీనివాసులు, రాజు, వెంకట్ రాముడు, మహేశ్వర్ రెడ్డి, రామళ్లకోట భాష, మా బాష తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** ఈ నెల 16 న జరుగు గ్రామీణ భారత్ **మిగతా 6వ పేజీలో...**

ఆత్మకూరు : మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి.యేసురత్నం

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు

బాస్కెట్ బాల్ పోటీల్లో 'ఎస్‌డిఆర్' బాలికల జట్టు ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కర్నూల్ జిల్లా ఔట్ డోర్ స్టేడియంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న బాస్కెట్ బాల్ పోటీలలో మాంటి ఇంటర్ నేషనల్ స్కూల్‌పై ఎస్‌డిఆర్ వరల్డ్ స్కూల్ బాలికల జట్టు 21-10 పాయింట్ల తేడాతో మొదటి స్థానం కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఎస్‌డిఆర్ వరల్డ్ స్కూల్‌లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ శనివారపు కొండా రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ విజయ శేఖర్ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూల్ జిల్లా అంతర్ స్థాయి విభాగంలో ఎస్‌డిఆర్ బాలికల జట్టు మొదటి స్థానం కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. జట్టు విజయానికి కారకులైన కోచ్ ముక్కమల్ల నవీన్ కుమార్, పిఇటి సుజాతని ప్రత్యేకంగా స్కూల్ చైర్మన్, ప్రిన్సిపాల్‌లు అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్నో సాధించి స్కూల్‌కి, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వసతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల కోసం వసతి గదుల నిర్మాణానికి శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో భక్తుల వసతి కోసం అన్ని హంగులు, వసతులతో 55 గదులు, రెస్టారెంట్, కామన్ హాల్, నిర్మించబోతున్నామన్నారు. ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు గత 14 సంవత్సరాల కాలంగా ఆగివున్న అరియర్స్ కూడా ఇప్పించామన్నారు. గతంలో ఆలయ జమ, నిల్వ మొత్తం రూ. 50 లక్షలు వుండేదని, ప్రస్తుతం రూ. 18 కోట్లు చేశామన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలను ముందుకు తేవడంలో ఆలయ ఈవో, పాలకమండలి సభ్యులు బాగా కృషి చేశారని కొనియాడారు. ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధికి తన సొంత నిధులు కేటాయించి పలు నిర్మాణ పనులు చేశారన్నారు. కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి, మండల నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, భూమా సుబ్బరామయ్య, జయసింహా రెడ్డి, ఆలయ సిబ్బంది, ఏజెన్సీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

విస్తృత ప్రచారంలో ధర్మవరం సుబ్బారెడ్డి

- ప్రజల పక్షాన నిరంతర కార్యక్రమాలు

ప్రజాశక్తి-డోన్

డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి ఇన్‌ఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. టిడిపి అధిష్టానం కర్నూలు ఉమ్మడి జిల్లాలో తొలిసారి టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు డోన్ అసెంబ్లీ అభ్యర్థిగా ధర్మవరం సుబ్బారెడ్డి పేరును ప్యాపిలి మండలంలోని జలదుర్గం గ్రామంలో బాదుడేబాదుడు ప్రారంభం కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా ప్రకటించారు. రెండోసారి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి వచ్చిన చంద్రబాబునాయుడు డోన్ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. టిడిపి కార్యకర్తలను కలుపుకుని వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు ఎండగడుతూ టిడిపి ప్రకటించిన బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోని ప్రజలకు వివరిస్తూ చైతన్య పరుస్తున్నారు. ప్రజలపై విపరీతమైన భారాలను వేస్తున్న తీరును తెలియజేస్తున్నారు. టిడిపిలోని కొందరు ధర్మవరం సుబ్బారెడ్డిని విమర్శిస్తున్నా వాటిని లెక్కచేయకుండా ప్రజల్లో మమేకమై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇల్లులేని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నారు. డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఇటీవల డోన్, ప్యాపిలి రైతులను సమీకరించి డోన్‌లో భారీ ప్రదర్శన నిర్వహించారు. నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, డోన్ నియోజకవర్గ అబ్జర్వర్ కమతం కాటమయ్య, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ తదితరులను కార్యక్రమానికి ఆహ్వానించారు. డోన్ టిడిపి కార్యాలయం నుండి ఎద్దుల బండ్లతో పాత బస్టాండ్ మీదుగా ఆర్‌డిఒ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. డోన్ నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్‌డిఒకు అందజేశారు. దీంతో పాటు టిడిపి అధిష్టానం పిలుపులను అందుకుని నియోజకవర్గంలో వరుస కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రెండున్నర సంవత్సరాలుగా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉన్న ధర్మవరం సుబ్బారెడ్డిలాంటి నాయకుడు కావాలని కార్యకర్తలు, ప్రజలు కోరుతున్నారు. 2021 నవంబర్‌లో నిర్వహించిన బేతంచెర్ల నగరపంచాయతీలో ఎన్నికల్లో 20 వార్డులకు గాను టిడిపి అభ్యర్థులను ఆరుగురిని గెలిపించుకోవడంలో ధర్మవరం సుబ్బారెడ్డి కీలకపాత్ర పోషించారు. బాదుడేబాదుడు, యువగళం కార్యక్రమాలను విజయవంతానికి కృషి చేశారు. దీంతో టిడిపి అధిష్టానం ధర్మవరం సుబ్బారెడ్డి అభ్యర్థిత్వానికి సానుకూలంగా ఉన్నట్లు చర్చనడుస్తోంది. టిడిపి అధిష్టానం, ఇతర సంస్థలు నిర్వహిస్తోన్న సర్వేలు కూడా ధర్మవరం సుబ్బారెడ్డికి అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది.

యువగళం కార్యక్రమంలో నారాలోకేష్‌తోపాటు ధర్మవరం సుబ్బారెడ్డి

డోన్ , ప్యాపిలి మండలాలకు కరువు మండలాలుగా ప్రకటించాలని ఎద్దుల బండ్ల ప్రదర్శనలో ధర్మవరం సుబ్బారెడ్డి

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

గ్రామాలను పట్టణాల మాదిరిగా సుందరవనంగా అభివృద్ధి చేయాలనేదే సిఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. బుధవారం నందికొట్కూరు మండలంలోని బిజినవేముల గ్రామంలో రూ.3.15 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను బిజినవేముల సర్పంచి రవి యాదవ్ ఆధ్వర్యంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వైసిపి నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్‌లు ప్రారంభించారు. గ్రామంలో రూ.3.15 కోట్లతో రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్, సిసి రోడ్లు, ఇంటింటికి తాగునీరు, వివిధ అభివద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బైరెడ్డి సిద్దార్థ రెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్ళ ఇండస్ట్రీ అన్న చంద్రబాబు నాయుడు గ్రామాలను ఎప్పుడూ పట్టించుకోలేదన్నారు. గత 12 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి బిజినవేముల గ్రామంలో చేసి చూపించామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మురళిక్రిష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్లు మద్దూరు సతీష్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, వైసిపి జిల్లా నాయకులు పబ్బతి రవి, మండల కన్వీనర్ ఓంకార్ రెడ్డి, సర్పంచులు జనార్దన్ గౌడ్, శేఖర్, ఎంపిటిసిలు సురేష్ యాదవ్, నాగేశ్వరరావు, అక్తర్, జబ్బార్, అల్లూరు రవి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్, వైసిపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం : మాండ్ర

ప్రజాశక్తి - కొత్తపల్లి

రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ జగన్‌ను త్వరలోనే ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. బుధవారం కొత్తపల్లిలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఎన్నికలు జరుగుతాయని, రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపుతారని తెలిపారు. పేదలు, బీసీల అభివృద్ధి జరగాలంటే టిడిపి అధికారంలోకి రావడంతో పాటు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. బీసీల ప్రభుత్వమని చెప్పుకుంటూ రాష్ట్రంలో ఉన్న బీసీలను సీట్ల మార్పు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం శూన్యమన్నారు.కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి జయసూర్య, మండల కన్వీనర్ నారపరెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ లింగస్వామి గౌడ్, మాజీ కన్వీనర్లు చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, లింగన్న, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, మారెన్న, శేఖర్, నాగేశ్వరరావు యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, బుచ్చిరెడ్డి, శివకుమార్, రాజు, రహీం ఖాన్, భీమ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీగా వస్తున్న మాండ్ర , నాయకులు

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం : వైసిపి

ప్రజాశక్తి - కొత్తపల్లి : మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ధారా సుదీర్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వెలుగు ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా 532 స్వయం సహాయక సంఘాలకు రూ.3,32,17,983 ప్రభుత్వం పొదుపు మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో జవహర్ బాబు, జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ (రంగ), వైసిపి మండల కన్వీనర్ కె. సుధాకర్ రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ నాగలక్ష్మి రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, సర్పంచ్ బాల ఎల్లయ్య, ఎంపీటీసీ ప్రవంతి, నాగంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ రామ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చింతమాను శ్రీనివాసులు యాదవ్, నారాయణరెడ్డి, రహంతుల్లా, రమేష్, మునిరంగ, కష్టుడు రహంతుల్ల, లింగారెడ్డి, జయరాజ్, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ మెగా చెక్కును అందజేస్తున్న నాయకులు

కోట్లాది రూపాయలతో అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని జిఎం టాకీస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ సమీపం వరకు రూ.8 కోట్లతో వేసిన ఫోర్ లైన్ రోడ్డును, సెంట్రల్ లైట్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రారంభించారు. అలాగే మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో రూ.40 లక్షలతో వేసిన సిసి రోడ్లను, రూ 23 లక్షల 40 వేలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, బనగానపల్లె మార్కెట్ యార్డ్ సమీపం నుండి తమ్మడపల్లె మీదుగా ఆకుమళ్ళ వరకు రూ. 9 కోట్ల 30 లక్షలతో వేసిన బీటీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో రూ. 22 కోట్లతో 100 పడకల ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం, రూ. 8 కోట్లతో ఫోర్‌లైన్ రోడ్డు సెంటర్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ సి ప్రభాకర్ రెడ్డి, డిఇ సునీల్ రెడ్డి, ఏఈ వుసేని ,పంచాయతీరాజ్ ఏఈ మహేష్ ,తమ్మడపల్లె సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, జడ్పిటిసి మెంబర్ సుబ్బ లక్ష్మమ్మ, వైసిపి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, వైసిపి బనగానపల్లె మండల కన్వీనర్ సన్నల జనార్ధన్ రెడ్డి, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్ సైకిల్ షాప్ మహబుబ్ వలి, పాతపాడు వెంకటేశ్వర రెడ్డి, బొబ్బల రాజశేఖర్ రెడ్డి, సూరి, పెద్దన్న, బాలు, జోలాపురం తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

వైభవంగా వసంత పంచమి వేడుకలు

- అమ్మ వారికి శ్రీశైల దేవస్థానం పట్టువస్త్రాలు సమర్పణ

- అక్షరాభ్యాసాలతో కొలను భారతి దేవి ఆలయం కిటకిట

సరస్వతీ దేవి అలంకరణంలో కొలనుభారతి దేవి

అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న శ్రీశైలం దేవస్థానం సూపరింటెండెంట్ తదితరులు

సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లి మండలంలోని శివపురం సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన కొలనుభారతిదేవి ఆలయంలో బుధవారం వసంతపంచమి వేడుకలు ఈఓ మోహన్, చైర్మన్ వెంకటనాయుడు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. సుదూర ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. సరస్వతి దేవి అలంకరణలో కొలను భారతిదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం, సహస్ర నామ కుంకుమార్చన, పుష్పార్చన, మహామంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీశైల దేవస్థానం సూపరింటెండెంట్ జి.స్వాములు, అర్చకులు సత్యనారాయణ స్వామి, వీరయ్య, రాములు అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు సమర్పించారు. వేల సంఖ్యలో భక్తులు రావడంతో కొలనుభారతి క్షేత్రం కిటకిటలాడింది. వందల సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారి సన్నిధిలో వారి చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు జరుపుకున్నారు. సాముహిక అక్షరాభ్యాసాలతో క్షేత్రం కిక్కిరిసింది. ఇక్కడ అక్షరాభ్యాసాలు నిర్వహిస్తే చిన్నారుల భవిష్యత్తు ఉత్తమంగా ఉంటుందని, విద్యా బుద్ధులు అమ్మవారి అనుగ్రహిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేదపండితుల మంత్రోశ్చరణల నడుమ సుమారు 613 మంది చిన్నారులకు అక్షరాభ్యాసాలు జరిగాయి.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు : వసంత పంచమిని పురష్కరించుకొని సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన కొలనుభారతిదేవి అమ్మవారిని ప్రముఖులు దర్శించుకున్నారు. కాకనూరు శ్రీ శారదపీఠం పీఠాధిపతి శివయోగేంద్ర, జూటూరు స్వామి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దారా సుదీర్, జెడ్పీటీసీ సోమల సుధాకర్రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ, వైసిపి మండల కన్వీనర్ కె. సుధాకర్ రెడ్డి, కో-ఆపరేటివ్ మెంబర్ మహమ్మద్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారిని ఆలయ ఈఓ మోహన్ పురోహితులతో కలసి దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐ నాగభూషన్‌లు అమ్మవారిని దర్శించుకున్నారు.

భారతి విద్యామందిరంలో...

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని భారతి విద్యా మందిరంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆధ్వర్యంలో సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంఇఒ అనురాధ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేపట్టారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను పాఠశాలకు తీసుకవచ్చి పలకలలో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఎంపిపి వీరభద్రుడు, ఎంఇఒలు పాఠశాల ఆవరణలో ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేసారు. కార్యక్రమంలో తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, విశ్రాంత హెచ్‌ఎం మధుసూదన్‌శర్మ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పోలిశెట్టి, ఉమాదేవి, హెచ్‌ఎం ప్రస, కమిటీ సభ్యులు చెంచు సుబ్బారావు, సత్యనారాయణ, రాజేష్, నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భారతీ విద్యా మందిరంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం

'గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో..

ప్రజాశక్తి - నంద్యాల : శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురురాజా ఓపెన్ ఆడిటోరియం నందు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సరస్వతి కళామతల్లికి వేద పండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులకు గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి, డైరెక్టర్ మౌలాలి రెడ్డి, స్కూల్ డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డిలు అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులకు చైర్మన్ పట్టు వస్త్రాలు అందజేసి వారి ఆశీస్సులను స్వీకరించారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం చేయిస్తున్న దస్తగిరి రెడ్డి

'బాల అకాడమీ పాఠశాలలో..

ప్రజాశక్తి - నంద్యాల : నంద్యాలలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ ఎంజివి. రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవీలత విచ్చేసి మాట్లాడుతూ సరస్వతీ దేవి జన్మదినమైన మాఘ శుద్ధ పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించడం వలన చిన్నారులకు సకల విద్యలు ప్రాప్తిస్తాయని నమ్మకమన్నారు. బాల అకాడమీ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం చేపిస్తున్న ప్రిన్సిపాల్ మాధవిలత

శ్రీ అక్షర పాఠశాలలో..

ప్రజాశక్తి - డోన్ : డోన్ పట్టణంలోని ఇందిరానగర్‌లో ఉన్న శ్రీ అక్షర పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి.రామకృష్ణ, డైరెక్టర్ బి.రఘురామ్‌లు మాట్లాడుతూ సమస్త మానవాళికి విద్యాబుద్ధిని ప్రసాదించే సరస్వతి దేవి దీవెనలు ప్రతి ఒక్కరికీ ఉండాలన్నారు. వసంత పంచమి రోజు తల్లిదండ్రులు తమ పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి.రామాంజనేయులు, ఉపాధ్యాయినులు ఎల్.లావణ్య, సునీత, మాధవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న పాఠశాల యాజమాన్యం

16న రైతు, కార్మిక సంఘాల గ్రామీణ బంద్

5వ పేజీ తరువాయి.. బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎస్ఎ చిన్న రెహమాన్ కోరారు. రామాంజనేయులు, శ్రీనివాసులు, మనోహర్, మాసుం, రవి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం** : దేశంలో ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరగనున్న గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకుడు వై ఆశీర్వాదం కోరారు. సమావేశంలో సభ్యులు శీను, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, కొల్లమయ్య, ఎస్‌కె వలి బాబు, షేక్షావలి పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్** : ఈ నెల 16న జరిగే గ్రామీణ బందులో గ్రామీణ పేదలు ఉపాధి హామీ కార్మికులు పేదలు కూలీలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేసి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు, సీనియర్ నాయకులు కే భాస్కర్ రెడ్డి, నాయకులు పి పక్కిరి సాహెబ్, బెస్త రాజు, గోపాలకృష్ణలు కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాసంఘ నాయకులు రామిరెడ్డి, ఏసేపు, కలాం భాష, కర్ణ తదితరులు పాల్గొన్నారు. నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామంలో హమాలీ కార్మికుల సమావేశం అభిమన్యు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి పి పకీర్ సాహెబ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులపై జరిగే ఎలాంటి దాడికైనా కిసాన్ ఉద్యమం ప్రతిఘటిస్తుందని తెలిపారు. గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఆనందరావు, దేవరాజు, ఎల్లస్వామి, శ్రీనివాసులు ,సుంకన్న, సత్యం, శేషన్న, మహేష్ పాల్గొన్నారు. అలాగే జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల, లింగాపురం, తరిగోపుల తదితర గ్రామాలలో గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ వ్యకాసం ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. వ్యకాసం జిల్లా నాయకులు కర్ణ, మండల అధ్యక్షులు శ్రీను, సిఐటియు నాయకులు నరసింహ, రైతు సంఘం నాయకులు పెద్ద ఏసన్న, లోకా రెడ్డి, పెద్దన్న, ఖాజా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

శ్రీశైలంలో మరోసారి చిరుత కలకలం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని రెడ్ల సత్రం వద్దకు బుదవారం మరోసారి చిరుత సంచారం చేసింది. రెడ్ల సత్రం కింది భాగాన ఉన్న చిరుత పులిని చూసి భక్తులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. భక్తులు రాత్రుల్లో బయటకు రావాలంటే భయానికి గురవుతున్నారు. గత కొంతకాలంగా శ్రీశైలంలోకి తరచుగా వస్తున్న చిరుతపులులు కలకలం రేపుతున్నాయి. అర్ధరాత్రి సమయంలో వివిపి కాలేజీలు, ఔటర్ రింగ్ రోడ్డు, రుద్ర పార్క్, రెడ్ల సత్రం, టోల్గేట్ చుట్టూ చిరుతపులులు సంచరిస్తున్నాయి. చాలాసార్లు చిరుతపులులు శ్రీశైలంలోకి వస్తున్నా ఫారెస్ట్ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవరిస్తున్నారు. టోలేగేట్ వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ అడవి జంతువుల మీద చూపిస్తే బాగుంటుందని భక్తులు అంటున్నారు. దేవస్థానం అధికారులు చాలాసార్లు ఫారెస్ట్ చుట్టూ రక్షణ గోడను నిర్మిస్తామని చెప్పినా ఎటువంటి పనులు చేపట్టకుండా గాలికి వదిలేశారు. భక్తుల ప్రాణాలతో ఫారెస్ట్, దేవస్థానం అధికారులు చెలగాటమాడడం తగదని, వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఉద్యమ బాటలో ఉద్యోగులు

5వ పేజీ తరువాయి.. **ఆళ్లగడ్డ** : రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లు వారి డిమాండ్ల పరిష్కారం కోసం ఎపి జేఏసీ కార్యాచరణలో భాగంగా ఎన్జీవో సంఘ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం రాష్ట్ర ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షుడు వంగాల దస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ రాజీవ్ రెడ్డికి జేఏసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలను సిఎం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి శివరామ లింగారెడ్డి, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పల్లె రాఘవరెడ్డి, ఆర్టీసీ నాయకులు శేఖర్, అధ్యాపకుల సంఘం నాయకులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **డోన్** : డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విరామ సమయంలో ఎపి జెఎసి పిలుపు మేరకు ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎపి జెఎసి నాయకులు ఎం.వెంకటసుబ్బారెడ్డి, వెంకట రమణ, లక్ష్మయ్య, బాబు మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. పెండింగ్ డిఎ అరియర్స్, పిఆర్సీ చెల్లించాలని, 12వ పిఆర్సీలో 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, పిఎఫ్, ఏపిజిఎల్ఐ సరెండర్ లీవ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, రవిశేఖర్, వెంకటలక్ష్మీ, రాధ, అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, భూకాంత రెడ్డి, మద్దిలేటి, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయ సుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, మునిరాజు తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్** : తహశీల్దార్ కార్యాలయం వద్ద జెఎసి ఆత్మకూరు తాలూకా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ నాయకులు శంకర్, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు అచ్చయ్య, ఏపీ ఎన్జీవో తాలూకా కార్యదర్శి సాజిద్ బాషా, వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌లు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. **బనగానపల్లె** : ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు సత్య ప్రకాష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాల ఎదురుగా భోజన విరామ సమయంలో మండలాధ్యక్షుడు ఎన్.ప్రతాప్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఆడిట్ కన్వీనర్ యు దస్తగిరి, ఉపాధ్యక్షుడు చల్లా కృష్ణయ్య, జిల్లా కౌన్సిలర్ కేఎం నాగరాజు, అబ్దుల్ కలీం, అబ్దుల్ షరీఫ్, అబ్దుల్లా, రావు, జిల్లా మహిళా కౌన్సిలర్ ఎం పుష్పలత, సత్యనారాయణ రెడ్డి, పిపి రంగన్న, వై.కళావతి పాల్గొన్నారు.

బనగానపల్లెలో నల్లబ్యాడ్జీలతో నిరసన

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల
O.S. No. 69/2021
గడాద్రి చంద్రకళ. ...వాది
వర్సెస్
P.రాము తండ్రి పెద్ద రాముడు, 48 సం॥, హిందూ, బిజినెస్, ఇంటి నెంబర్ 25/450/20- 761 మరాఠీ కాలనీ, వైయస్సార్ నగర్, నంద్యాల మండలం, నంద్యాల జిల్లా. ...ప్రతివాది
ప్రతివాది కి దావా సమన్సు
వాది, ప్రతివాది అయిన మీ నుండి ప్రామిసర్ నోటు బాకీ మొత్తం రాగోరి పై దావా దాఖలు చేసినాడు. ప్రతివాది అయిన మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను స్వయంగా గాని, వకీలు ద్వారా గాని, పై కోర్టులో 22-02-2024 తేదీన ఉదయం. 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచో పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియ జేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ.22-02-2024
ఇట్లు
అన్నమయ్య గారి బాలసుబ్బయ్య
వాదిపరం అడ్వకేట్, నంద్యాల.